నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 06, అక్టోబర్ 2025 పేజీలు - 8



# ఎన్నికల ప్రవర్తన నియమావళి దృష్ట్యా పోలీస్ గ్రీవెన్స్ డే రద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్గొండ జిల్లా బ్యూరో



స్థానిక సంస్థలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో దృష్ట్యా పోలీస్ గ్రీవెన్స్ డే రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. స్థానిక సంస్థలు ఎన్నికలు జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం ఫిర్యాదులను సమర్పించే నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి జిల్లాలో...

# మొదలైన ఎన్నికల వేడి

- ఎన్నికల బరిలో ప్రధాన పార్టీల సన్నహాలు
- అందరి దృష్టి జెడ్పి పీఠాలపైనే
- అనుకూలించని రిజర్వేషన్లతో ప్రధాన పార్టీల్లో గందరగోళం
- రెండు విడతల్లో జెడ్పిటిసి ఎన్నికలు
- మూడో విడతలో పంచాయతీ ఎన్నికలు

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో




స్థానిక సంస్థల ఎన్నికల వేడి ఉమ్మడి జిల్లాలో మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయడంతో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సమాయత్తం అయ్యాయి. మరోవైపు బీసీ రిజర్వేషన్ల నేపధ్యంలో ఎన్నికలు వాయిదా పడతాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ..... అధికార కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు మాత్రం అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. ఇప్పటికే కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నాయి. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం కైవసాని తిరిగి బిఆర్ఎస్ చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా అధికార కాంగ్రెస్ పార్టీ మూడు జెడ్పి స్థానాలను గెలిచేందుకు వ్యూహాత్మకంగా అభ్యర్థుల ఎంపికను చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈసారి ఎలాగైనా తమ అభ్యర్థులు జడ్పీ పీఠం కైవసం చేసుకుంటారని బిజెపి భావిస్తుంది. నల్గొండ జడ్పీ పీఠం ఎస్టీ మహిళకు రిజర్వు కావడంతో జిల్లాలోని నాయకులు గందరగోళంలో పడ్డారు. ఏ పార్టీకి ఆ పార్టీ వారు అంచనాలు వేసుకొని ప్రయత్నాలు శురుచేశారు. నల్గొండ జెడ్పీ చైర్మన్ ఎస్టీ మహిళకు రిజర్వు కావడంతో అన్ని పార్టీల్లోనూ ఆశావాహులు పెరిగారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో బీసీ జనరల్ కావడంతో ఆశావాహులు పెద్ద సంఖ్యలో ఉన్నారు గతంలో మహిళ నే చైర్ పర్సన్‌గా వ్యవహరించారు. తిరిగి ఈసారి కూడా బీసీ జనరల్ రావడంతో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల ఎంపికను చేసేందుకు సలహాలు చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ మిగతా 4లో



# ఆలయంలో నిత్యారాధనలు

## యాదాద్రిలో భక్తజన సందోహం







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆలయంలో నిత్య ఆరాధనలు సాంప్రదాయకంగా జరిగాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది..క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యాణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.

# కాకా కార్మికుల దేవుడు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి కాకా జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని వారి విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలలో ఆయన ప్రత్యక్షంగా పోరాటం చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాకా' అని అన్నారు. హైదరాబాద్‌లోని ఎంతోమంది కార్మికులకు, నిరుపేదలకు బస్తీలు కట్టించి వారి హృదయాల్లో దేవుడిగా కొలువై ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# స్వామియే శరణమయ్యప్ప

## మహా పాదయాత్ర

## కరపత్రాన్ని విడుదల చేసిన అయ్యప్ప స్వాములు

## 23వ తారీఖున స్వాగత ఏర్పాట్లు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎట్టయ్య గురు స్వామి దైవమే శరణమయ్యప్ప శబరిమల మహాపాదయాత్ర గొడుకొండ్ల గ్రామం నుంచి ఈనెల 23 తారీకున ప్రారంభమయ్యే శబరిమల మహా పాదయాత్ర కరపత్రాన్ని విడుదల కార్యక్రమం రిజర్వాయర్ ఎదురుగా ఉన్న గోడకొండ్ల అయ్యప్ప స్వామి గుడిలో నిర్వహించారు. ఈ పాదయాత్ర ఎట్టయ్య గురుస్వామి సంకల్పం మేరకు వారి కుమారులు రామ్మోహన్, భరత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులు శబరిమల మహాపాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీ శబరి కొండ మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# చలకుర్తి చిన్నారుల ఖాతాలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్




హాలియా, మేజర్‌న్యూస్ : చెన్నైలోని తాభరం ప్రాంతంలోని ఎస్ఐవిఇటి కళాశాల మైదానంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ అటెండ్ లార్జెస్ట్ కరాటే డిస్ప్లే నందు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో భాగస్వామ్యులు అయ్యారు. ఇట్టి గిన్నిస్ రికార్డు నందు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళకు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ ఈ గిన్నిస్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందని తమపై బాధ్యత కూడా పెంచిందని మునుముందు మరింత కఠోరశ్రమతో సాధన చేసి మరెన్నో అంతర్జాతీయ పతకాలు సాధించి పుట్టిన ఊరికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకువస్తామని, చిన్ననాటి నుండే శిక్షణ ఇప్పించి నిరంతరం తమవెంట ఉండి నడిపిస్తున్న తల్లితండ్రులకు, శిక్షణలో మెళకువలు నేర్పించి మంచి మంచి అవకాశాలు ఏర్పాటు చేసిన కోచ్ మహేష్ నాయక్‌కి ధన్యవాదాలు తెలియచేశారు.

# మొదలైన ఎన్నికల వేడి

(మొదటిపేజీ తరువాయి)

మహిళలకు రిజర్వ్ అయింది. బీసీ మహిళ కావడంతో పోటీ విపరీతంగా ఉన్నట్లు కనిపిస్తుంది. గత పర్యాయం జనరల్ కావడంతో ఎలిమినేటి సందీప్ రెడ్డి జెడ్పి ఛైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించారు. అయితే ఈసారి బీసీ మహిళ ను వరించడంతో ఆశావాహులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో బిసి రావడంతో అధికార పార్టీ నుంచి పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు. నల్గొండ జిల్లాలో ఎస్టీ మహిళలకు రావడంతో అభ్యర్థి ఎంపికను చేయడంలో నాయకులు సిద్ధమవుతున్నారు. హైకోర్టులో 8వ తారీఖున 42% రిజర్వేషన్ పై తీర్పు వెలబడనుంది. అయినప్పటికీ అభ్యర్థుల ఎంపిక విషయంలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు కసరత్ చేస్తున్నారు. నల్గొండ ఉమ్మడి జిల్లాలో రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో ప్రధాన పార్టీలు గందరగోళంలో పడ్డాయి. ప్రధాన పార్టీల అదృష్టంతా జెడ్పిపిటాలపైనే కేంద్రీకరించారు. హైకోర్టు తీర్పు అనంతరం ఒకవేళ రిజర్వేషన్లు మారితే మారవచ్చును అనే అభిప్రాయాలు వెలబడుతున్నాయి. జడ్పీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. మూడో విడతలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఏదేమైనాప్పటికీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జెడ్పి స్థానాల్లో గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రధాన పార్టీలు సలహాలు చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : ఇబ్రహీంపేట (అలీనగర్)కు చెందిన మహమ్మద్ యాసీన్ అలి నూతన అల్లుడు రిసెప్షన్ వేడుకలు నిడమనూరు బాలాజీ ఫంక్షన్ హాల్ నందు నిన్న సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్‌నకు ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాభివందనాలు తెలియపరిచారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు అంజద్ ఖాన్, యాకుబ్ అలీ, పాన్ షాప్ అంజాద్ ఖాన్, దస్తగిరి, యాకుబ్ అలీ కుమారులు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బలి చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన దూదిమెట్ల సత్తయ్య



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని చిన్నారాయణపురం గ్రామానికి చెందిన బొబ్బలి చంద్రయ్య అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న నార్కెట్‌పల్లి మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి రుద్రారెడ్డి, నడింపల్లి లింగయ్య, ఊదరి లింగయ్య, మీరు సత్తయ్య, గూగు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డియస్పీగా ఎంపికైన రాహుల్‌కు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన దాసరి శ్రీనివాస్‌సరిత దంపతుల కుమారుడు దాసరి రాహుల్ ఇటీవల్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ -1 పరీక్షా ఫలితాల్లో డియస్పీగా ఎంపిక కావడం పట్ల లయన్స్‌క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసూఫ్ అధ్యక్షతన ఆదివారం రాహుల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్ పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే గ్రూప్ -1లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గొప్ప విషయమన్నారు. రాహుల్ పట్టుదల, క్రమశిక్షణ లక్ష్యసాధనకు ప్రతీక. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వరరావు,కొణతం సీతారాంరెడ్డి, కొప్పుల రంగారెడ్డి, రావులపల్లి ప్రసాద్, సుంకర క్రాంతి కుమార్, కందిబండ శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వర్లు, శంకరాచారి, నాగయ్య, చింతమల్ల సైదులు, రాంబాబు పాల్గొన్నారు.

# సోమయ్యగౌడ్ మృతి గౌడజాతికి తీరనిలోటు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డుకు చెందిన దొంతగాని సోమయ్య ఆదివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదాలు సోమయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమయ్యగౌడ్ మృతి గౌడ జాతికి తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం కమిటీ సభ్యులు దొంతగాని వెంకటేష్, అయిల వెంకన్న, దొంతగాని శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్,నాగరాజు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ పాలిక్లీనిక్ ఆధ్వర్యంలో

# మెగా వైద్య శిబిరం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరిలో చౌరస్తాలోని ఆయుష్మాన్ పాలి క్లినిక్ హాస్పటల్లో హజారే హాస్పటల్ హన్మకొండ వారి సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి డయాబెటిస్ మోకాళ్ల నొప్పులు, కీళ్లవాతం, 2డికో, ఈసిజి వంటి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ పాలి క్లినిక్ యజమాన్యం మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు తిరుమలగిరి మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోరిక మేరకు నెలకోసారి ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాచర్ల భిక్షపతి జనరల్ మెడిసిన్, డాక్టర్ అభిలాష్ ఆర్థోపెడిషియన్, డాక్టర్ వివేక్ కార్డియాలజిస్ట్, జైన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్దుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృఎహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

# గడ్డం వెంకటస్వామికి నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మాజీ కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెంకటస్వామి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఆటో యూనియన్ మిత్రుడు కూసు నాగరాజు అకాల మరణం చెందారు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ మిత్రులంతా కలిసి ఆదివారం వారి కుటుంబానికి 20000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు కుటుంబానికి భరోసాగా మేమున్నామంటూ మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల ఆటో యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# యాదాద్రిశుని సేవలో డీజీపీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని సతీసమేతంగా దర్శించుకున్న డీజీపీ బి.శివధర్ రెడ్డి వీరికి ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరు గర్భాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఏఈఓలు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పోలీస్ అధికారులు, ఆలయ అధికారులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో స్థానం పొందిన జిల్లా జట్టుకు అభినందనలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కబడ్డీ క్రీడలో సూర్యాపేట జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలవడం అభినందనీయమని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు ఎండి మహబూబ్ జానీ, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్‌లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో వాకర్స్ క్లబ్ కోదాడ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 16 విభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందిన సూర్యాపేట జిల్లా కబడ్డీ జట్టుకు ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కబడ్డీ క్రీడలో కోదాడకు ఘనమైన చరిత్ర ఉందని, ఇదే చరిత్రను కొనసాగించాలన్నారు. కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌ను వారు అభినందించారు. భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచి సూర్యాపేట జిల్లాకు మరింత వన్నె తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఈదుల కృష్ణయ్య, రెవిన్యూ అధికారి జానకి రామిరెడ్డి క్రీడాకారులు పంది కళ్యాణ్, సైదులు, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు చలిగంటి రామారావు తదితరులు ఉన్నారు.

# ప్రయాణికులతో కిక్కిరిసిన కోదాడ బస్టాండ్






కోదాడ, మేజర్‌న్యూస్ : దసరా పండుగ సెలవులు ముగియడంతో వారి స్వస్థలాలకు ఉద్యోగాలు చేసే ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో ఆదివారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసింది. సోమవారం నుండి ఉద్యోగులు విధులకు హాజరు కావాల్సి ఉండటం విద్యార్థులు పాఠశాలలకు కళాశాలకు వెళ్ళటం ఉండటంతో ఉదయం నుంచి ప్రయాణికుల తాకిడి పెరగడంతో సరిపోను బస్సులు అందక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దసరా పండుగ ముగియడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు తిరుగు ముఖం పట్టడంతో ప్రయాణికులు గంటలు తరబడి బస్సుల కోసం చంటి పిల్లలతో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ముఖ్యంగా ఖమ్మం, మిర్యాలగూడ రూట్లలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య




చండూర్, మేజర్‌న్యూస్ : త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా పనిచేసి సత్తా చాటాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి రామలింగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో సిపిఐ బలమున్న గ్రామాలలో పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎంపీటీసీ, సర్పంచ్ పోటీ చేయుటకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిత్యం పేద ప్రజల సమస్యల కోసం పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే సిపిఐని గెలిపించుటకు ప్రజలు కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన సమావేశంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తిప్పర్తి రాములు,మండల కార్యవర్గ సభ్యులు బరిగల వెంకటేష్, కర్నాటి వెంకటేశం, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, గంట రమేష్, ఇరిగి సంజీవ పాల్గొన్నారు.

## పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన గునమోని సైదులు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చింతగూడెం గ్రామపంచాయతీకి చెందిన గునమోని సైదులు ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గునమోని సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను నమ్మించి చివరికి వారి సమస్యలను పట్టించుకోకుండా ఉండడం నాకు నచ్చలేదు. ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలను మార్చాయి. అందువల్లనే బీఆర్ఎస్‌లో పార్టీలో చేరానని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామీణ కుటుంబానికి మేలు చేకూర్చాయి.ప్రజలతో నిబద్ధతగా పనిచేసే నాయకులే భవిష్యత్తులో ప్రజాదరణ పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చింతగూడెంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ద్వారా పార్టీ బలాన్ని మరింతగా పెంచినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.

సూర్య



# 6.5 కిలోల అండాశయ భారీ ట్యూమర్‌ను తొలగించిన రాజేశ్వరి హాస్పిటల్ బృందం

## - అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

## - వివరాలు వెల్లడించిన డా. రాజేశ్వరి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని రాజేశ్వరి హాస్పిటల్ వైద్యుల బృందం అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. నల్లగొండ జిల్లా, అడవిదేవరపల్లి మండలానికి చెందిన 55 ఏళ్ల సరోజకు అండాశయంలో ఏర్పడిన 6.5 కిలోల భారీ ట్యూమర్‌ను డా.రాజేశ్వరి ఆధ్వర్యంలో వైద్యుల బృందం ఆదివారం విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా డా. రాజేశ్వరి ప్రవీణ్ మాట్లాడుతూ అండాశయ ట్యూమర్లు చాలా కాలం మౌనంగా ఉంటూ పెరుగుతూ ఉంటాయని ఆమె తెలిపారు. సరియైన సమయంలో గుర్తించి శస్త్ర చికిత్సలు చేయడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చునని డాక్టర్ చెప్పారు. ప్రతి మహిళ నిరంతరం గైనకాలజీలతో పర్యవేక్షణలో చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సలో డా.రాజేశ్వరి ప్రవీణ్, గైనకాలజిస్ట్, లాపరస్కోపిక్ సర్జన్ నేతృత్వం వహించారు.సరోజ కొంతకాలంగా కడుపు ఉబ్బరం, ఊపిరి ఆడకపోవడం, అసౌకర్యం ఉండటంతో సంబంధిత పరీక్షలు చేయగా, అండాశయంలో పెద్ద ట్యూమర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఆదివారం రాజేశ్వరి హాస్పిటల్ వైద్యుల బృందం సరోజకు శస్త్ర చికిత్స నిర్వహించి, భారీ ట్యూమర్‌ను తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం సరోజ కోలు కుంటుంది. శస్త్రచికిత్సలో పాల్గొన్న ఆపరేషన్ థియేటర్ నర్సింగ్ సిబ్బంది, స్వప్న, విజయ, హైమ, ఉష,సనా, శ్రీదేవి, రమేష్, విమల,లక్ష్మమ్మ, రాములమ్మ, ఫాతిమా, జహీరాలు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మాజీ కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్ర తొలి దశ, మలిదశ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి కాక సేవలు చిరస్మరణీయమని బర్రె జహంగీర్ భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం గడ్డం వెంకటస్వామి కాకా జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రిగా ఏఐసీసీ కీలక నేతగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నేత వెంకటస్వామి అని, సిడబ్ల్యూసి సభ్యునిగా పార్టీలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానం చేయించి రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన నేత వెంకటస్వామి అని ముఖ్యంగా పేద దళిత కార్మిక రంగంలోని ప్రజలకు ఎనలేని సేవలు చేసిన గడ్డం వెంకటస్వామి వారి గుండెల్లో ఎప్పటికీ ఉంటారని వెంకట స్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, చుక్క స్వామి, కొండపురం గణేష్, దేవరకొండ మహేష్, ఎండి షరీఫ్, నాయిని ప్రవీణ్ కుమార్, సాల్వేర్ ఉపేందర్, గ్యాస్ చిన్న ,డాకురి ప్రకాష్, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు



# చిన్నారిని ఆశీర్వదించిన సీపీఐ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎలగలగూడెం గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త ఈదులకంటి మల్లయ్య అరుణల కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షనల్‌లో జరిగింది. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మాజీ సర్పంచ్ సురిగి చలపతి, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాసం, బక్క నరసింహ, కట్కూరి మల్లయ్య, కట్కూరి వెంకన్న, తీర్పురి నరసింహ, గజ్జల కిషన్, బక్క లక్ష్మయ్య, గోపగోని సైదులు, కట్కూరి లింగస్వామి, మాధగోని విజయ్, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

# స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆదివారం స్వామివారికి అరణి మధనం ద్వారా అగ్నిప్రజలింప చేశారు మూర్తి కుంభ స్థాపన ఆరాధనలు పూర్తిచేసే మూల మంత్ర హవనం నిర్వహించారు శ్రీవారి ఉత్సవమూర్తులకు నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం చేశారు అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినటి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యారాధన నిమిత్తం అర్చకులు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మనీ మాయ శోభిత స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్పమాలతో శోభాయంగా అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా చేశారు. విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు దరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి అర్చకులు స్వామివారి నిత్య కళ్యాణ మహొూత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారి కల్యాణాన్ని భక్తులు తిలకించి ఆనంద పరవశులైనారు అదేవిధంగా ఆదివారం స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో స్వామి వారి అన్న ప్రసాద వితరణలో సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని నిత్య అన్నప్రసాదాన్ని స్వీకరించారు స్వామివారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆదివారం దర్శించుకున్నారు.

# జన్మదిన వేడుకలో పాల్గొన్న భూపాల్‌రెడ్డి

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః ఎల్లారెడ్డిగూడెం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మేడి నవీన్ జన్మదినం సందర్భంగా ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఈఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత శోభాయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసుభ శ్రీనివాసరావు కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఈరపాక నరసింహ పాల్గొని దుర్గామాత శోభయాత్ర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీర శివాజీ యూత్ ప్రెసిడెంట్ సురగొని రాజు, రఘు సురేష్, సన్నీ, రంజిత్, మసూద్, బన్నీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం యూత్ జిల్లా కమిటీ ఎన్నిక

## జిల్లా అధ్యక్షులుగా జీవిలికపల్లి వెంకట్

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాగిల్లపురం మహేష్





ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం యువజన విభాగం కమిటీని జిల్లా6 కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆలేరు నియోజకవర్గంలోని మొటమోండూరు గ్రామానికి చెందిన జీవిలికపల్లి వెంకట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన జాగిల్లపురం మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి గోపాల్ దరిపెల్లి ప్రవీణ్‌లకు తమ కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి సంఘం యువజన విభాగం సభ్యులను ఒక్కతాటిపై తెచ్చి కుమ్మరి సంఘం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కుమ్మరులను బిసి బి నుండి బిసి ఎ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. యువత అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో అవకాశమున్నచోట యువత పోటీలోకి దిగాలని సూచించారు.